# విరిగిన మనస్సు

రామారావు త్రుళ్ళిపడ్డాడు. హఠాత్తుగా ఏ భూతాన్నో చూసినంతగా వెనక్కు తూలడంలో తన వెనకవున్న మంచంమీద కూలబడ్డాడు. నడుం కళుక్కుమంది. కాని, గుండెలో ముందుగా సవరించుకున్నాడు. రొమ్ముమీద సవరిస్తున్న చేతికి తాపాముర్పామోత వినబడింది. ఆశ్చర్యపడి తనను తనే ఎగాదిగా చూచుకున్నాడు.

తన దుస్తుల్లోగాని, తన కన్పించిన శరీరభాగాల్లోగాని తానింతగా ఝడుసుకోడానికి కారణం కనిపించలేదు. గుడ్డల యిస్త్రీ మడతలు-తను పైకి మడిచిన చేతులు తప్ప మరెక్కడా నలగలేదు. శరీరం నిగనిగలాడుతూంది-దబ్బపండులా. అవి తన చిన్నప్పట్నుంచీ వున్నట్టే యిప్పుడూ వున్నాయి గనుక తనను జూచి తనే త్రుళ్లిపడవలసిన కారణం ఏముందీ?

మంచంమీదినుంచి లేచి మళ్ళీ గోడదగ్గర కెళ్ళాడు. భార్య కాపురానికొచ్చిన నాటి దగ్గర్నుంచీ ఎక్కడుందో-ఆ మేకునే వ్రేలాడుతూంది అద్దం. అలవాటుప్రకారం కుడిచేయి అద్దం వెనకవున్న దువ్వెనని తీసుకుంది. కాని; మామూలుగా అద్దంలోకి చూడగానే కనిపించవలసిన నవ్వుముఖం కనిపించలేదు-గొగ్గు గొగ్గుల రేగడి మట్టికింద కందగడ్డ కనిపించింది. రామారావు క్రింది పెదవిని పళ్ళమధ్య బిగించాడు. కళ్లు మసకలాడుతున్నాయ్. ఇంతకుముందు తను ఝడుసుకుంది యీ మొఖాన్ని చూచేనా?

కళ్ళలో నీళ్లు నిండాయ్. క్రింది పెదవిని వదిలేశాడు. కన్నీరు జుటజుటా కారిపోయింది. పంచె చెంగుతో ముఖం తుడుచుకుని, కుడిచేతి దువ్వెన్న తలమీదికి పోనిచ్చాడు. అద్దంలోకి చూస్తే-మధ్య పళ్ళూడిన తెల్లదువ్వెన, తన నొక్కు నొక్కుల జుత్తును తృప్తిగా దువ్వలేకపోతూంది. దువ్వెనని కళ్లదగ్గరకి తెచ్చుకు చూశాడు. మిగతా పళ్ళకు నూనె మడ్డికూడా పట్టింది. అందుకేనేమో, తను త్రుళ్ళిపడింది?!

కాదు కాదు!! ఇలాటి సాకుల్తో తన భయం తీరడంలేదు. అంతకుముందు తనకద్దంలో కనిపించి త్రుళ్లిపడ జేసింది కందగడ్డా గాదు, దువ్వెనా గాదు...తన ముఖమే...అప్పుడా ముఖంలో తనకి-రంపం పట్టుకున్న నరకలోక సిపాయీ కనిపించాడు; ప్రశ్నార్థకాల అంబుల పొదిచాటున మసగబారిన తన ముఖం కనిపించింది.

**శ్రీ పోలవరపు శ్రీహరిరావు**

ఎందుకు? ఎందుకింత జరిగింది?

దువ్వెనని యథాస్థానంలో వుంచి, మెల్లగా మంచంమీదికి వెళ్ళి కూచ్చున్నాడు. ప్రశ్నార్థకాలు అంబుల పొదిలోంచి లేచి తన కళ్లముందు నృత్యం చేస్తున్నయ్. ఎందుకు? ఎందుకింత జరిగింది?

కాలేజీలో చదువుకునే రోజుల్లో తానెంత 'యుది' గా వుండేవాడు? ఆ రోజుల్లో తను స్త్రీలనుగురించి ఎలా అభిప్రాయ పడేవాడు? తోటి విద్యార్థులు స్త్రీలంటే 'సీతాకోక చిలుకలనీ;' 'పురుషుల ఆనందంకోసం సృష్టింపబడ్డవాగనీ;' 'వ్యామోహింపజేసి, లాలసత్వంలో ముంచెత్తి, పురుషుల్ని వశం చేసుకోవటమే వారి పనని వాదించేవారు. ఆ అభిప్రాయాలమీద నమ్మకంతోనే వాళ్ళు ప్రవర్తించేవారు.

కాని; తనో? స్త్రీకి ప్రత్యేక గౌరవస్థానం వుందనీ; స్త్రీ భార్యగాక మాతృస్వరూపిణి కూడాననీ; ఆమెలో పురుషునికంటె ఉదాత్తభావాలుంటాయనీ వాగం




1 తులము టిన్నులలో అన్నిచోట్ల దొరుకును.

శ్రీ అంబాళ్ అండు కంపెనీ,

తపాలు పెట్టె నెం. 8. మదరాసు.




ఒక గంటలో యౌవ్వనము

## కామస్తంభన

ధాతుపుష్టి. వంసారము ఖము నిచ్చుటలో సాటి లేనిది. విరాళ చెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు.

S. T. పల్లాన్ & సన్సు. పురసవాక్కం & కిల్పాకం. బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కురోడు. రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడు. వెల్లూరు-ఆర్యన్ ఫార్మసీ.

# విరిసనగిమనస్సు

చేవాడు. పురుషుడు స్త్రీని తనవంటి మానవ వ్యక్తిగా గ్రహించి, సదవకాశాలన్నిటినీ కలిగించి, తనతో సమానమైన ప్రతిపత్తిని కలిగించినవాడు—సంసారాల్లో రవరవలకూ, కీచులాటలకూ, అసంతృప్తికీ తావుండదని ఘట్టిగా వాదించేవాడు.

వాదించడమేగాదు, తను చెప్పిన వాటిని నమ్మి చరించేవాడు. పెళ్లిజేసుకున్న మిత్రులకి తనెన్ని విషయాలో జెప్పి—గురుతుల్యుడుగా వుండేవాడు. ఏ భార్యాభర్తల మధ్య ఏ చిన్ని పొరపొరలొచ్చినా తనకు తెలిస్తే వూరుకునేవాడుగాదు. మెల్లగా వాళ్ళ అసంతృప్తికి కారణాలు తెలుసుకునేవాడు. వారి వారి ఆర్థికస్థితుల్నీ, మనస్తత్వాలనీ జమాఖర్చుచేసి-ఫలానా విషయంలో ఫలానా లోటువున్నదని గ్రహించేవాడు. అంతటితో ఆగక ఆ భార్యాభర్తలతో యథాలాపంగా మాట్లాడి వారిలోని అసంతృప్తి పోయేందుకు తగు సలహాలను ఎంతో చక్కగా, ఎవరూ నొచ్చుకోకుండా, అరటిపండొలిచి చేతిలోపెట్టినట్లు చెప్పేవాడు.

తన యీ సలహాలవల్ల తన మిత్రులనేకుల సంసారాలు, దాంపత్యశోభలు తృప్తితో వికసించాయ్. అనేకమంది తను ఆదర్శపురుషుడని మెచ్చుకునేవారు. ఇంత అనుభవ, ప్రస్తుతులు లభించినతర్వాతనే తను పెళ్ళిచేసుకున్నాడు. తలిదండ్రుల చిరకాలవాంఛితం ప్రకారం మేనత్తకూతురు 'కస్తూరి'నే పెళ్లిచేసుకున్నాడు. ఆమె తనంత చదువుకోలేదనీ, విజ్ఞానికాదనీ, సంస్కారభావాలు అంటలేదనీ తనకు తెలుసు. ప్రపంచంలోవున్న రకరకాల స్త్రీలలో ఎలాటి స్త్రీనైనాసరే-తానే భర్తయితే-సంస్కార భావాలను మప్పగలననీ; ఆమే తనూ మమైక్యతను సాధించుకుని; దాంపత్య జీవితాన్ని ఎంతో తృప్తితో, ఆదర్శవంతంగా నడుపుకునేట్లు చేయగలననీ రామారావు నమ్మిక, సహేతుకమైన గర్వం.

దాంపత్యయాత్రలో విజ్ఞానయుతమైన తృప్తిని సాధించడంతో రామారావుకు తన తెలివి తేటలమీద, శక్తియుక్తులమీద సహస్రాధికమైన నమ్మకం పాదుకుపోయింది. ఈ అయిదారేళ్ళలోనూ తనయింట్లో ఏ పొరపొచ్చేలూ లేవు. క్రమబద్ధమైన సంగీ

## హిందీ విద్యాబోధిని

తెలుగక్షరములు తెలిసిన ప్రతివారు ఈ గ్రంథసహాయంవల్ల ఒక నెలలోనే హిందీ భాషను నేర్చుకొనవచ్చును. ఉచ్చారణ, అర్థ వివరణములు తెలుగక్షరములతో యీయబడినవి. హిందీ నేర్చుకొనువారికి ఇది చాల సహాయకారి. వెల 1-4-0 తపాలాఖర్చు వేరు.

ఈశ్వరి కో,

పోష్టుబాక్సు, 139, మదరాసు-1

ఆరోగ్యానికీ, సౌందర్యానికీ

## కాసినో టాల్కం పౌడరు

ఉపయోగించండి.


ఇది బిడ్డలకు చల్లదనము, హాయినిస్తుంది. మనోహరమైన పరిమళము గలది. చర్మ వ్యాధులను నివారిస్తుంది.




## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

## రాబోవు ఆటల పోటీకి




తమిళనాడుకు ఏజెంట్లు:
ఒరిస్సా. నైజామ్సు. మైసూరు. ఆంధ్రజిల్లాలకు.
సీతారామా జనరల్ స్టోర్సు.
బరహంపూరు - సికిందరాబాదు,
బెంగుళూరు - బెజవాడ - మధుర.

## కుట్టుపని స్వబోధిని (తెలుగు)

"Self Tailoring and Cutting Teacher"
శాస్త్ర పద్ధతిలో కత్తిరించి కుట్టు పావనులు కలవి. ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము. 96 పేజీలు 42 పటములుగల పుస్తకము అ. 12 పోస్టుఖర్చులు అ. 7. మహారాజ పుస్తకశాల అరుణాచల మొదలి వీధి, 26 బీటు, మద్రాసు.


# విరిగిన మనస్సు

తంలావుంది తన సంసార జీవనం. కాని; కాని;-

మెల్లగా నడుంవాల్చి, దిండులో ముఖం దాచుకున్నాడు. రెండుచేతులా తలను పట్టుకుని క్రిందికి అదుముకున్నాడు. కళ్లు గట్టిగా మూసుకున్నాడు. కళ్ళల్లో కారు చీకటి కమ్ముకుంది. ఆ చీకటిలో నీటి బుడగల్లాటి సున్నాలు బయలుదేరాయ్. అవి చిన్న చిన్నవిగా ప్రారంభమై పెద్దవిగా విశాలమౌతూ మాయమౌతున్నాయ్. ఒకదాని స్థానే పది - వంద - వెయ్యి - లక్షో పలకలుగా బయలుదేరి, గజిబిజిగా ఖండించుకునే వృత్తాల్లా తిరుగుతున్నాయ్. ఆ వృత్తాల, ఖండనాల వెనకగా - అర్ధచంద్రాకారంగా వంగిన కళ్ళు లీనా లీనంగా కనిపించాయ్. ఆ కళ్ళచివరల జలపాతాలు - ఆ కళ్ళమధ్య అదురుతున్న ముక్కు. దానిక్రింద గాలికి చలిస్తూన్న ఆకుల్లా, కదులుతున్న ఎర్రని పెదేలు.

రామారావు కిప్పుడా సున్నాలు కనిపించడంలేదు. ఆ విచలిత ముఖం సుస్పష్టమవుతూంది. ఆ ముఖంమీద ఉవ్వెత్తుగా లేగిన జుత్తు ప్రశ్నార్ధకాలుగా తనమీది కురుకుతూంది. అది కస్తూరిముఖం - తన భార్య కస్తూరిది !! అంతకుముం దెన్నడూ ఆ ముఖం అలా వుండడం అతను చూడలేదు సరిగదా - వూహించనైనా లేదు. మరి ఏం జరిగింది? ఎందుకు? ఈ కస్తూరి ముఖానికీ - తను తృళ్ళిపడ్డానికీ సంబంధం ఏమిటి?

శ్వాసబరువు ఖారింది. బోర్లా పడుకున్నవాడల్లా వెల్లకిలా తిరిగాడు. గుండెలు సవరించుకుంటూ కళ్లు తెరిచాడు. పెదిమెలు నాలికతో తడుముకున్నాడు. దాహమయింది. లేచి వెళ్ళాలనిపించడంలేదు. వంటింట్లోవున్న కస్తూరిని పిలవాలనీ అనిపించలేదు. నాలికతో ఎంత తడిపినా పెదేలు తక్షణమే ఆరిపోతున్నాయ్. తనకు వూహ తెలిసినతర్వాత యిలాటి అనుభవం యెరగడు. ఇప్పుడంతా కుదించుకుపోయిన మలేరియా జ్వరం రోగిగావుంది. ఎందువల్ల? ఎందుకిలా జరగింది?

సంజెచీకట్లు గదిలో కొస్తున్నాయ్. రామారావు ప్రశ్నావళి కంతంలేదు. తనింత ఉక్కిరిబిక్కిరి కావడాని కారణం కోసం వెదుకుతున్నాడు. ఈ వాయు దిగ్బంధన ఎప్పుడు ప్రారంభమయిందా అని ఆలోచించాడు. ఆ మధ్యాహ్నం టిఫిన్ తీసుకునేప్పుడు కూడా ఆఫీసులో తోటి గుమాస్తాల సందర్శి నవ్వుల్లో ముంచెత్తాడు. గంగరాజు తనవద్దకొచ్చి, ఫ్లాస్కులోని కాఫీవంచుకు తాగుతూంటే, "ఏమోయ్! మళ్ళీ గృహాయుద్ధం జరిగిందా ఏమిటి?" అని అడిగాడు. గంగరాజు "అనగా, యీనగా అని రోజూ పోరైతే ఎంతకాలం భరించనోయ్?!



భార్య ఆస్పత్రిలో ప్రసవవేదన పడుతోంది. భర్త ఆందోళనతో వరండాలో అటూ ఇటూ తిరుగుతున్నాడు కబురు చెప్పటానికి నర్సు వచ్చింది. చాలా గాభరాగా భర్త అడిగాడు:

"ఏమైంది? అబ్బాయా అమ్మాయా?"

ఆయన కంగారు చూసి నర్సుకు కూడా కంగారులో నత్తి వచ్చింది:

"ముమ్ము ముమ్ము ముమ్ము..."

"ముగ్గురు పిల్లలా! బాబోయ్."

"కకక్క క్కక్క కాదండి. అ అ అ అ..."

"ఆరుగురే? నిజంగా? చచ్చాను..."



ఏదో విషయంమీద ఇద్దరు మిత్రులు తీవ్రంగా వాదించుకుంటున్నారు.

ఒకడు:- "వెధవ డబ్బు! డబ్బు సంపాయించాలంటే కొన్ని వేల మార్గాలున్నాయి."

రెండో వాడు :- "కాని వాటిలో గౌరవనీయమైన మార్గం ఒకటే ఉంది."

మొదటివాడు :-ఏమి టది?"

రెండోవాడు :- "ఆ; అడుగుతావనే అనుకున్నా. నువ్వామార్గం వదిలిపెట్టి ఎన్నాళ్లయిందో ?"

*

వంద తిట్టాడు. "మూర్ఖుడువీ; క్రూరుడువీ గాకపోతే భార్యనట్లా కొట్టుకుంటారా? ఆమె అమాయకత్వంవల్ల మూర్ఖతవల్ల తప్పు చేస్తే నువ్వు అలాటి తప్పుడుపోకడే పోవాలా? మీ ఆర్థిక స్థితిగతులు దగ్గిరా విడమర్చి చెప్పి, దోవలోకి తీసుకురావాలి గాని యిదేవటోయ్ నాగరికులు చెయ్యవలసిన పనీ? ఛీ" అని తుపుక్కున వుమ్మేశాడు. గంగరాజు సిగ్గుపడిపోయాడు.

ఇదంతా తనగ్గుర్తేవుంది. ఆ తర్వాత గంటసేపూ ఆఫీసు పని పూర్తిచెయ్యడంలో గడిపాడు. బాగానే వుంది. ఆఫీసు వదిలి యింటికి బయలుదేరేసరికి చేతులు కోటు జేబుల్ని వెదికాయ్. ~~లి దొరికింది. పాపకు పాలడబ్బా సంగతి గుర్తుకొచ్చింది. అదే మొదలు చేసింది...

ఈరోజు 28. మూడు రోజుల్లో జీతం వస్తుంది. రెండు రూపాయ లప్పు తీసుకుంటే సరిపోతాయ్. మిత్రుల్నందర్నీ అడిగాడు. ఒకడు "లోగడ నువ్వే నాలుగూ, అయిదూ అప్పిచ్చేవాడివి. యిప్పుడు నువ్వే అప్పడగడ మేమిటోయ్?" అన్నాడు ఆశ్చర్యంగా. తను "మిగిల్చిన డబ్బు కాస్తా పురిటి ఖర్చుల కైపోయిందోయ్" అని చెప్పాడు. అందరూ శూన్యహస్తాలే చూపించారు. "గుమాస్తాల జీవితాల్లో నెలాఖరున డబ్బు నిలవవుండడం ఈ జన్మలో చూడం" అన్నాడు గంగరాజు. రామారావు అంతేగావల్ను అనుకున్నాడు.

ఎప్పుడూ సరుకులు కొనే కొట్టు శెట్టి నడిగితే అప్పు లేదన్నాడు. ఇలాటి యిబ్బందులొస్తాయనే రెండు రూపాయలు దాచుంచితే కస్తూరి తగలేశింది. చంటివాడి కేసబ్బయితే ఏమిటో—కుటికూరా కొంది. 'మనకు మించిన ఖర్చం'టే; 'వళ్లు నిగనిగ లాడుతుందని ముచ్చటపడి కొన్నా

# విరిగిన మనస్సు

రెండురోజుల్నుంచీ వేళకు వంట కూడా చెయ్యడంలేదు. మళ్లా యివ్వాళ ప్పొద్దున్నే సాధింపులు మొదలెట్టింది. నువ్వు చెప్పిన సలహాప్రకారం మౌనం వహించాను. చట్టి దీసి కుర్రాడి నెత్తిమీద బద్దలు గొట్టింది నిష్కారణంగా. వాడాడుకునే బెత్తంతీసి నాలు గంటించాను. క్షణంలో వంటజేసి టైముకు పెట్టిపంపింది" అన్నాడు విజయ గర్వంతో.

రామారావు నాలుగు చివాట్లు వేశాడు, వండీ' అంది. ఇప్పు డెలాగు? పాలడబ్బా లేకపోతే పాప కెలాగు??

చేసేది లేక యింటి కొచ్చాడు. ఉయ్యాల్లో పాప గేరుగేరుమని ఏడుస్తూంది. తను కోటుతీసి వంకకు తగిలించాడు. పాపను సముదాయిస్తున్న కస్తూరి "మీ నాన్నారు పాలడబ్బా తెచ్చారమ్మా" అంటూ వచ్చి కోటుజేబులు వెది

(25-వ పేజీ చూడండి)

GOVERNMENT OF MADRAS
మద్రాసు సర్కారు ఉత్పత్తి
సత్యమేవ జయతే

కేరళ
షేవింగ్‌స్టిక్
(పరిశుద్ధమైన తైలమునుండి తయారైనది)
స్టిక్కులు - గిన్నెసబ్బులు

తేలికైన మెత్తని
క్షౌరమునకు

●

కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్ కోజికోడ్.
డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు
మద్రాసు, వారి ఒక డివిజను.

Sistas-KS-30



చక్కనివ్రాతకు, మన్నికకు
అశోకా
కలములనే
వాడండి
అశోకా
పెన్‌ వర్క్సు
తెనాలి

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో, రాజమండ్రి

# ★ విరిగిన మనస్సు ★

(20-వ పేజీ తరువాయి)

కింది. తెల్లబోయి తన ముఖంలోకి అదో మాదిరిగా చూచింది. ఆ చూపులో "ఇతం అసమర్థుడ వేమిటి" అన్న ధ్వని తనకు వినిపించింది. తన కెంతో సిగ్గేసింది. కాని; యిరుకునపడ్డ లేడిలా తన గుండెలు తన్నుకున్నాయ్.

కస్తూరి "నాలుగు రోజుల్నుంచీ చెబుతున్నా పాలడబ్బా తేలేదేమండీ?" అంది కోపంగా. తనేమన్నా పాపమీద కోపం వుండి పాలడబ్బా తేకుండా వుంటున్నాడా - కస్తూరిలా అనడానికి? నిజంగా, చెడ్డకోపం వచ్చిందా ప్రశ్నకి. అందుకనే — హ్యు! యిష్టం లేక!" అని సమాధాన మిచ్చాడు. కస్తూరి కనుబొమలు చిట్లించి "అవునైండి! ఎందుకిష్టం వుంటుందీ? వేలెడు ముండకి కూటికూరా సబ్బెందుకని మొన్నకు మొన్నా అన్నారు. అదంటే నే మీకు పురుగులాగుంది" అంది.

తన నింతింత మాటలతో, సంకుచిత బుద్ధిగల క్రూరుడులా చిత్రించడాన్ని ఎలా సహించగలడు? అందుకే చరచరా వెళ్లి ఆ చెంపా యీ చెంపా వాచేట్లు కొట్టాడు.

తను...రామారావు...తనే...

కస్తూరి మొదట్లో ఆశ్చర్యపడింది. "కొడ్తున్నారా ?!" అంది. తర్వాత ఆమె ముఖంలో నల్లదనం ప్రవహించింది. చివరి కామె కళ్ళు కుంచించుకుపోయి, కనురెప్పలు సుడిగాలిలోని గడ్డిపోచల్లా అల్లల్లాడినయ్. కస్తూరి గోడకు జేరగిలబడిపోయింది. కుంచించుకుపోయిన శరీరాన్ని చేతులమధ్య దాచుకునేందుకు ప్రయత్నించింది.

అప్పుడే; తను చరచరా యీ గదిలోకి వచ్చేడు. చెమటబట్టినట్లున్న తలను దువ్వుకుందామని అద్దం దగ్గరకు వెళ్ళి చూచుకున్నాడు. తనే - రామారావు...తనే... తన ప్రతిబింబమే...

అప్పుడు తను త్రుళ్లిపడిందానికి కారణం యిప్పుడు తెలిసింది. లేచి కూర్చున్నాడు. గది చీకట్లతో నిండిపోయింది. బైటి హాలులోకీ, వంటింట్లోకీ చూచాడు. ఒక్కచోటా దీపం కనిపించలేదు. పాప గేరుగేరున ఏడుస్తూనే వుండడం తానింతవరకూ గమనించలేదు. మరి, కస్తూరి ఏమైనట్లు ?

లేచి వెళ్ళాడు. హాల్లో కాలెడుతూనే "దీపం వెలిగించలేదేం" అని ప్రశ్నించాడు - కస్తూరి నుద్దేశించి. జవాబు రాలేదు. తనే మెల్లగా వెళ్ళి గూట్లో వున్న లాంతరు వెలిగించాడు. లాంతరు చేత్తో బుచ్చుకుని "ఎక్కడున్నావోయ్." అన్నాడు బిగ్గరగా. అదే క్షణంలో ఆమె కనిపించింది. అక్కడే...తను కొట్టిన తర్వాత గోడకు జేరగిలబడినచోటనే... అట్లాగే కుంచించుకు పోయివుంది.

రామారావు వంగి, కస్తూరిచెయ్యి అందుకుంటూ "లేవవేమోయ్, యింకా" అన్నాడు. బెదిరినకళ్ళు సంబాళించుకుంటూ, చేతి నందనీయకుండా లాక్కుని "లేస్తున్నానండీ" అంది కస్తూరి. ఆమాటలో తైన నూతులోంచి వచ్చిన ఆక్రందనలా వుంది. ఆమె లేచి బెదరి బెదరి చూస్తూ, అతనికి తన గాలైనా తాకకుండా ఒదిగి ఒదిగి, గోడవెంటనే నడుస్తూ వంటింట్లోకి వెళ్లింది.

రామారావు నిర్ఘాంతపోయాడు. తనంటే నేనా కస్తూరి పులినోటి లేడిలా భయపడుతూంది?! తనను చూచా??

అవును...అందుకనే తన ముఖం చూచి తనే త్రుళ్లిపడ్డాడు......అప్పుడతని కా అద్దంలో తనముఖం కనిపించిన తీరు అలాంటిదే...అందులో — రంపం పట్టుకున్న నరకలోక సిపాయీ, ప్రశ్నార్థకాల అంబులపొదీ గాటంగా కనిపించాయ్. అలాటి రూపు చూచిన ఏ స్త్రీ యీ కస్తూరిలా భయపడదు ?

ఇలా ఆలోచించిన రామారావు నిలవలేకపోయాడు. పరుగెత్తి వెళ్ళి పొయ్యి రాజేస్తున్న కస్తూరిని కౌగిలించుకున్నాడు. గోలున ఏడుస్తూ "ఆ క్షణంలో నేను యమకింకరుణ్ణయ్యాను కస్తూరీ! నన్ను క్షమించు! ...నేను కొట్టింది నిన్ను గాదు — నన్ను నేనే కొట్టుకున్నాను......పాపకు పాలడబ్బా తేలేని నామీద, నేనే కసికత్తులు విసిరాను" అన్నాడు. ★


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, మరద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు, ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపుతాము.

50 బిళ్ళల బుడ్డి ఖరీదు రు 6.12.0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము


వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

## వెల రు 12/-లకు తగ్గింపబడినది

## బైనాక్యులర్సు

అమెరికా జపాన్లో తయారుచేయబడినది.



10 నంబరు పూచీ దూరపు వస్తువులను ముఖం ముందుకు తెచ్చు శక్తివంతమై అనేక విధముల వస్తువులకు పీలైన లెన్సు అమర్చబడినది పోస్టేజి-ప్యాకింగు రు. 1/- అదనం. 15 రోజుల తర్వాత ధర రు. 30/-లకు హెచ్చింపబడును

International Traders

(W) P. O. Box 67 6, Calcutta7